తెలుగు డిజిటల్ దినపత్రిక
సిరి
1 YEAR ANNIVERSARY
...People Voice | www.siridaily.com
ఆదివారం, డిసెంబర్ 28, 2025 | సంపుటి-2 సంచిక-14 పేజీలు-11
The Largest Readers Local Digital Daily

# ప్రజాస్వామిక పరిరక్షణ ఇదేనా?

- కాంగ్రెస్ ఇచ్చిన ఏడవ గ్యారంటీ ఇదేనా
- ప్రజల గొంతుక జర్నలిస్టులను అరెస్టు చేయడం, నిర్బంధించడం కాంగ్రెస్ నిరంకుశత్వానికి నిదర్శనం
- జర్నలిస్టుల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ఇచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలి డిమాండ్
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి
- జర్నలిస్టుల అరెస్టును తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్

7






# డబుల్ ఇళ్లను పంపిణీ చేయాలి

- బీఆర్ఎస్ నాయకుల ధర్నా, రాస్తారోకో
- ఎన్నికల సమయంలో మాత్రమే పంపిణీ చేస్తారా
- డబుల్ బెడ్ రూమ్ పంపిణీ ఆలస్యం ఎందుకు
- 15 రోజులలో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ పంపిణీ చేయాలి



4

నర్సాపూర్ పట్టణంలో వెల్దుర్తి రోడ్డుకు నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన నిరుపేదలకు, లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని శనివారం డబుల్ బెడ్ రూమ్ దగ్గర నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ధర్నా చేశారు ఈ ధర్నాలో లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు సీఎం డౌన్ డౌన్ డబుల్ బెడ్ రూమ్ లు వెంటనే ఇవ్వాలని నినాదాలతో లబ్ధిదారులు నిరసన చేశారు సునితా రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో బ్లాక్ 1 కింద 250 బ్లాక్ 2 కింద 250 డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం చేపట్టడం జరిగిందని బ్లాక్ 1 ఇండ్ల నిర్మాణం టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మాణం పూర్తి అయినది ఇంకా 250 డబుల్ బెడ్ రూమ్ తుది దశలో ఉన్నావని వాటిని పూర్తి చేయాలని 4000 మంది డబుల్ బెడ్ రూమ్ కు దరఖాస్తు చేసుకున్నారు ఈ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ లు లబ్ధిదారులకు అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో నర్సాపూర్ లో 1300 మందికి ఇళ్ల స్థలాల పత్రాలు ఇచ్చామని ఇక్కడ డబుల్ బెడ్ నిర్మాణం జరిగితే పేద ప్రజలకు అధిక సంఖ్యలో డబుల్ బెడ్ రూమ్ లు వస్తాయని భావించామని అన్నారు.

నర్సాపూర్, (సిరి న్యూస్)



6

# జాతీయ రహదారి పనుల్లో నాణ్యత లోపం

## వేసిన వారంకే కూలుతున్న స్లాబ్‌లు ప్రయాణికుల.. భధ్రత గాలికి

పటాన్ చెరు, సిరి న్యూస్: జాతీయ రహదారి 65 (ఎన్ ఎచ్-65) మదీనాగూడ నుంచి సంగారెడ్డి వరకు 6లేన్ల విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్టు ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్నప్పటి కీ, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాలతో వేగవంతం చేస్తున్నారు.

# జీవో 252ను సవరించాలి

- రెండు కార్డుల విధానంతో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం
- చలో కలెక్టరేట్ భారీగా తరలివచ్చిన సంగారెడ్డి జిల్లా జర్నలిస్టులు
- టీయూడబ్ల్యూజే-హెచ్ 143 ఆధ్వర్యంలో ధర్నా





3

జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీకి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన జీవో నెం. 252ను వెంటనే సవరించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143) సంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. కొత్త జీవోతో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని వారు ఆరోపించారు. ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ టీయూడబ్ల్యూజే (హెచ్ 143) రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన జర్నలిస్టులు సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ప్లకార్డులు చేతబట్టి, అక్రిడిటేషన్ల జీవోను సవరించాలని, రెండు కార్డుల విధానాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. జీవో చిన్న పత్రికలను చిదిమేస్తుందని, మూలిగే నక్క మీద తాటి కాయ అన్న చందంగా చిన్న పత్రికలపై కక్షసాధింపు ధోరణిగా ఉందని జర్నలిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు.

సంగారెడ్డి డిసెంబర్ 27 (సిరి న్యూస్)





# వైభవంగా అయ్యప్ప మహా పడి పూజ



- **పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతా రావు, పద్మా దేవేందర్ రెడ్డి**
- **పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు**

**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 27 (సిరి న్యూస్)** : వేద పండితుల మంత్రోచ్చారణాలు... అయ్యప్ప స్వాముల శరణుఘోష... భక్తుల జయజయ ద్వానాలు.. నడుమ అయ్యప్ప స్వామి మహా పడి పూజ శనివారం మెదక్ లో వైభవంగా జరిగింది. స్థానిక అయ్యప్ప స్వామి దేవాలయంలో ఉదయం గణపతి, సుబ్రమణ్య స్వామి పూజ నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి విగ్రహానికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేశారు. గురుస్వాములు హరిదాస్, వైద్య రాజు ఆధ్వర్యంలో పడి పూజ జరిగింది. ఈ సందర్భంగా పడి వేలం పాటను రూ.88,888 దక్కించుకున్న జీవన్ రావు, నర్సింగ్, వేణు, ప్రవీణ్, పవన్ , ఉప్పల శ్రీనివాస్, నరేష్ స్వాములు పడి వెలిగించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే లు పద్మా దేవేందర్ రెడ్డి, మైనంపల్లి హనుమంత్ రావు, బిఆర్ఎస్ నేత తిరుపతి రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మెన్ చంద్రపాల్, మాజీ వైస్ చైర్మన్ అశోక్ పూజలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రంగంపేట ఆశ్రమం మాధవనందా సరస్వతి స్వామి హాజరై ఉపదేశం ఇచ్చారు.ఈకార్యక్రమంలో ఆలయ బాధ్యులు రామాంజనేయులు లక్ష్మీపతి, కొండ శ్రీనివాస్, వీర్ కుమార్, చక్రపాణి, ఉప్పల శ్రీనివాస్, మహేందర్, శ్రీకాంత్, మనోజ్ , శ్రీపాల్, రమేష్ పాల్గొన్నారు







## కొల్చారం మండలం సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా రవితేజ రెడ్డి



కొల్చారం, డిసెంబర్ 27 (సిరి న్యూస్) : కొల్చారం మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షునిగా పైతర గ్రామానికి చెందిన యాబన్నగారి రవితేజ రెడ్డిని అధ్యక్షులుగా శనివారం నాడు లాంచనంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులుగా పోతం శెట్టిపల్లి సర్పంచ్ పాతూరి దయాకర్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా చుక్కాపూర్ సర్పంచ్ ఆంజనేయులు కాంచనంగా ఎన్నుకున్నారు.



## ప్రతి దళితుడు పోరాటం చేయాలి

**రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ ను కలిసిన దళిత నాయకులు**

**గెలుపొందిన వార్డు సభ్యులను సన్మానం**

**నిజాంపేట, డిసెంబరు 27 (సిరి న్యూస్)** : రాజకీయంగా, విద్యాపరంగా, ఆర్థికంగా ఎదుర్కోవాలంటే రాజ్యాధికారమే లక్ష్యంగా ప్రతి ఒక్క దళితుడు పోరాటం చేయాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకయ్య స్పష్టం చేశారు. సిద్దిపేట జిల్లా భూంపల్లి గ్రామంలోని ఆయన స్వగృహంలో మెదక్ జిల్లా ఎమ్మార్పీఎస్ టీఎస్ అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ శనివారం రోజున ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి దళితుల సమస్యలను విన్నవించారు. అనంతరం స్థానిక ఎన్నికల్లో గెలుపొందిన వార్డు సభ్యులను శాలువాతో సన్మానించి మాట్లాడారు దళితులు ఆర్థికంగా ఎదగాలంటే అన్ని రంగాల్లో ముందుండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు ఉన్నారు.



# జీవో 252ను సవరించాలి

- **రెండు కార్డుల విధానంతో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం**
- **చలో కలెక్టరేట్ భారీగా తరలివచ్చిన సంగారెడ్డి జిల్లా జర్నలిస్టులు**
- **టీయూడబ్ల్యూజే-హెచ్ 143 ఆధ్వర్యంలో ధర్నా**

**సంగారెడ్డి డిసెంబర్ 27 (సిరి న్యూస్)** జర్నలిస్టులకు అక్రిడిటేషన్లు జారీకి రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకువచ్చిన జీవో నెం. 252ను వెంటనే సవరించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (హెచ్ 143) సంగారెడ్డి జిల్లా శాఖ డిమాండ్ చేసింది. కొత్త జీవోతో జర్నలిస్టులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని వారు ఆరోపించారు. ప్రభుత్వ విధానాన్ని నిరసిస్తూ టీయూడబ్ల్యూజే (హెచ్ 143) రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఛలో కలెక్టరేట్ కార్యక్రమం నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన జర్నలిస్టులు సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఫ్లకార్డులు చేతబట్టి, అక్రిడిటేషన్ల జీవోను సవరించాలని, రెండు కార్డుల విధానాన్ని వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. జీవో చిన్న పత్రికలను చిదిమేస్తుందని, మూలిగే నక్క మీద తాటి కాయ అన్న చందంగా చిన్న పత్రికలపై కక్షసాధింపు ధోరణిగా ఉందని జర్నలిస్టులు ఆందోళన వ్యక్తం చేశారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలోనే కఠినమైన నిబంధనలతో అక్రెడిటేషన్ నిబంధనలు రూపొందించారని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచన చేసి, జీవోను సవరించాచాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా అడిషినల్ కలెక్టర్ చంద్రశేఖర్ కు జర్నలిస్టులు వినతిపత్రం అందజేశారు. కొత్త జీవోతో జర్నలిస్టులకు జరుగుతున్న నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని అడిషినల్ కలెక్టర్ ను జర్నలిస్టులు కోరగా.. అందుకు ఆయన అంగీకరించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి గౌడ్ మాట్లాడుతూ.. జర్నలిస్టుల హక్కులను కాలరాసే విధంగ జీవో 252 ఉందన్నారు. గత ప్రభుత్వ హయాంలో సుమారు 23 వేల అక్రెడిటేషన్ కార్డులు జారీ చేయగా, తాజా జీవో అమలుతో 10 వేలకుపైగా కార్డులు కోతకు గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో నియోజకవర్గ స్థాయిలో రిపోర్టర్లకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చేవారని, తాజా నిబంధనలతో వాటిని రద్దు చేసి రాష్ట్ర, జిల్లా, మండల స్థాయిలకే పరిమితం చేయడం దారుణమని విమర్శించారు. అదేవిధంగా, గతంలో జనరల్, స్పోర్ట్స్, కల్చరల్, ఫిల్మ్, కార్టూనిస్టులకు ప్రత్యేక కోటాలు ఉండేవని, ప్రస్తుతం వాటిని రద్దు చేసి ఫ్రీలాన్స్ కోటాలోనూ కార్టూనిస్టులకే పరిమితం చేయడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రస్థాయి అక్రెడిటేషన్‌కు డిగ్రీ విద్యార్హత లేదా ఐదేళ్ల అనుభవం ఉండాలని, జిల్లా, మండల స్థాయి రిపోర్టర్లకు ఇంటర్మీడియట్ విద్యార్హత తప్పనిసరి చేసినప్పటికీ వారి అనుభవాన్ని పరిగణనలోకి తీసుకోకపోవడం అన్యాయమన్నారు. గతంలో ఆటో డ్రైవర్లు, సర్పంచులు, పార్టీ కార్యకర్తలకు అక్రెడిటేషన్ కార్డులు ఇచ్చిన విధానాలకు ప్రభుత్వం స్వస్తి పలకాలని కోరారు. ఇంతకుముందు పట్టణాలు, మండలాల్లో ప్రతి 50 వేల జనాభాకు ఒక అక్రెడిటేషన్ కార్డు చొప్పున ఇచ్చేవారని, తాజా జీవోలో మండలానికి ఒక్క కార్డు మాత్రమే ఇస్తామని పేర్కొనడం సరికాదని అభ్యంతరం తెలిపారు. అలాగే కేబుల్ చానళ్లకు జిల్లా స్థాయిలో ఇచ్చే అక్రెడిటేషన్ కార్డులను రద్దు చేయడాన్నీ తప్పుపట్టారు. గతంలో జిల్లా స్థాయిలో ఇచ్చే ఈ కార్డులు ఎలాంటి ప్రత్యేక హోదా ఇవ్వకపోయినా, జర్నలిజం కోసం మాత్రమే ఉపయోగించేవారని చెప్పారు. విజిటింగ్ కార్డులు, లెటర్‌హెడ్లపై 'అక్రెడిటెటెడ్ టు ది గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ' అనే పదాలను వాడరాదని, ముద్రించరాదని పేర్కొనడం కూడా సరికాదని అన్నారు. ఈ జీవో ద్వారా చిన్న పత్రికలను చిదిమేసే ప్రయత్నం జరుగుతోందని, మూలిగే నక్క మీద తాటి కాయ పడ్డ చందంగా చిన్న పత్రికలపై కక్షసాధింపు ధోరణి కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇతర రాష్ట్రాల్లో లేనివిధంగా తెలంగాణలో అత్యంత కఠినమైన నిబంధనలతో అక్రెడిటేషన్ రూల్స్ రూపొందించారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి జీవో 252ను సవరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీయుడబ్ల్యూజే హెచ్-143 జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరారిగౌడ్, రాష్ట్ర నాయకులు దారాసింగ్, సీహెచ్ పరశురాం, వేణుగోపాల్ రెడ్డి, నాగరాజు, కరుణాకర్ రెడ్డి, క్రాంతి, నగేష్ గౌడ్, శ్రీకాంత్, అమృతం, ప్రదీప్, రాఘవరెడ్డి, నారాయణ, పవన్‌తో పాటు జిల్లాలోని వివిధ మండలాల నుంచి పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.






# డబుల్ ఇళ్లను పంపిణీ చేయాలి

- **బీఆర్ఎస్ నాయకుల ధర్నా, రాస్తారోకో**
- **ఎన్నికల సమయంలో మాత్రమే పంపిణీ చేస్తారా**
- **డబుల్ బెడ్ రూమ్ పంపిణీ ఆలస్యం ఎందుకు**
- **15 రోజులలో లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ పంపిణీ చేయాలి**

**నర్సాపూర్ డిసెంబర్ 27 (సిరి న్యూస్)** నర్సాపూర్ పట్టణంలో వెల్దుర్తి రోడ్డుకు నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన నిరుపేదలకు, లబ్ధిదారులకు వెంటనే పంపిణీ చేయాలని శనివారం డబుల్ బెడ్ రూమ్ దగ్గర నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ధర్నా చేశారు ఈ ధర్నాలో లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు సీఎం డౌన్ డౌన్ డబుల్ బెడ్ రూమ్ లు వెంటనే ఇవ్వాలని నినాదాలతో లబ్ధిదారులు నిరసన చేశారు సునితా రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో బ్లాక్ 1 కింద 250 బ్లాక్ 2 కింద 250 డబుల్ బెడ్ రూమ్ నిర్మాణం చేపట్టడం జరిగిందని బ్లాక్ 1 ఇండ్ల నిర్మాణం టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నిర్మాణం పూర్తి అయినది ఇంకా 250 డబుల్ బెడ్ రూమ్ తుది దశలో ఉన్నావని వాటిని పూర్తి చేయాలని 4000 మంది డబుల్ బెడ్ రూమ్ కు దరఖాస్తు చేసుకున్నారు ఈ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ లు లబ్ధిదారులకు అందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు గతంలో నర్సాపూర్ లో 1300 మందికి ఇళ్ల స్థలాల పత్రాలు ఇచ్చామని ఇక్కడ డబుల్ బెడ్ నిర్మాణం జరిగితే పేద ప్రజలకు అధిక సంఖ్యలో డబుల్ బెడ్ రూమ్ లు వస్తాయని భావించామని అన్నారు నర్సాపూర్ కు కెసిఆర్ 25 కోట్లు కేటీఆర్ 15 కోట్లు కేటాయించారని ఎలక్షన్ సమయంలో మాత్రమే కాంగ్రెస్ ప్రభుత్వంకు సంక్షేమ పథకాలు గుర్తుకు వస్తాయని ఎద్దేవా చేశారు 15 రోజులలో లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ లు పంపిణీ చేయకుంటే సంక్రాంతి తర్వాత లబ్ధిదారులతో వచ్చి డబుల్ బెడ్ రూమ్ లకు తాళాలు వేస్తామని ఎద్దేవా చేశారు అనంతరం నర్సాపూర్ చౌరస్తా వరకు బీఆర్ఎస్ నాయకులు లబ్ధిదారులు ర్యాలీగా బయలుదేరి జాతీయ రహదారిపై బైఠాయించి రాస్తారోకో నిర్వహించారు. నిరసన కార్యక్రమంలో జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్ టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ పట్టణ అధ్యక్షుడు బిక్షపతి మున్సిపల్ మాజీ చైర్మన్ అశోక్ గౌడ్ మాజీ వైస్ చైర్మన్ నయీమ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు













# అక్రెడిటేషన్స్ కొత్త జీఓను సవరించాలి

- **రెండు కార్డుల విధానానికి స్వస్తి పలకాలి**
- **జర్నలిస్టుల హక్కులు కాలరాస్తే చూస్తూ ఊరుకోం**
- **అర్హులైన జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్స్ ఇవ్వాలి**
- **టియూడబ్ల్యూజే (హెచ్ 143) డిమాండ్**
- **మెదక్ జిల్లా కలెక్టరేట్ ముందు ఆందోళన... డీఆర్ఓకు వినతి**

**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 27 (సిరి న్యూస్)**

రెండేండ్ల తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్స్ జారీ చేయడం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన జీ.ఓ నెంబర్ 252 పూర్తిగా లోపభూయిష్టంగా ఉందని టీ యూడబ్ల్యూజే (హెచ్ 143)ఉమ్మడి మెదక్ జిల్లా గౌరవ అధ్యక్షులు జానకి రామ్ గౌడ్, జిల్లా కన్వీనర్ పబ్బతి సురేందర్ రెడ్డి లు ఆరోపించారు.యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం జర్నలిస్టులు మెదక్ కలెక్టరేట్ ఎదుట ఆందోళన నిర్వహించి డిఆర్ఓ భుజంగ రావు కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల కనీస హక్కు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, జర్నలిస్టుల మధ్య విభేదాలు తెచ్చే విధంగా కొత్త జీ.ఓ ఉందని వారు అభిప్రాయ పడ్డారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో పనిచేసిన జర్నలిస్టులకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో 2014 మార్చి నెలలో జరిగిన జర్నలిస్టు జాతరకు వచ్చిన అప్పటి కాబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ అందరి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చుకుందామని ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఆయన సూచన మేరకు పూర్వ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 23 వేల మంది జర్నలిస్టులకు అక్రెడిటే షన్స్ కార్డ్స్ జారీ చేయడం జరిగిందని వారు అన్నారు. ప్రధానంగా డెస్క్ జర్నలిస్టులను కూడా గుర్తించి ఒకే గొడుగు కిందికి తెచ్చి అందరికీ కార్డులివ్వగా 40 ఏళ్ల నుంచి జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతూ రెండు రాష్ట్రాల్లో ఉండే ఒక సంఘం అప్పట్లో దీనిని వ్యతిరేకించిందని, నేడు వాళ్ళ యూనియన్ కు చెందిన జాతీయ నాయకుడే మీడియా అకాడమీ చైర్మన్ ఉండటంతో ఇప్పుడు డెస్క్ జర్నలిస్టులను వేరు చేసి వాళ్ళ పంతాన్ని నెగ్గించుకున్నారని ఆరోపించారు. ఈ విషయాన్ని డెస్క్ జర్నలిస్టులు నిశితంగా గమనించాలని కోరారు. మీడియా అక్రిడిటేషన్ కార్డు, మీడియా కార్డు పేరిట రెండు కార్డులు తెచ్చి గందరగోళం సృష్టించారని, ఏ కార్డు వల్ల ఏ ప్రయోజనం జరుగుతుందో జీవోలో విశదీకరించలేదని, జర్నలిస్టులనే వాళ్లకు అందరికీ ఒకే రకమైన ప్రయోజనాలు ఉండాలని డిమాండ్ చేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు ఏళ్ళు పూర్తవుతున్న నేపథ్యంలో కొత్తగా ఇవ్వబోయే కార్డుల కోసం కొత్త నిబంధనలు పెట్టి కార్డులలో 10 వేలకు పైగా కోత పెట్టె విధంగా ప్రస్తుత నిబంధనలు తెచ్చారన్నారు. ఈ నిబంధనలతో జర్నలిస్టులు తమ హక్కుగా పొందే అక్రెడిటేషన్స్ కార్డులను కోల్పోవడం అనివార్యం అన్నారు. రిపోర్టర్స్, డెస్క్ జర్నలిస్టులకు మధ్య విబేధాలు సృష్టించే విధంగా "మీడియా కార్డును" తేవాలని యోచించడం శోచనీయమన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో తీసుకు వచ్చిన జి.ఓ 239 ప్రకారం అప్పటి చైర్మన్ అల్లం నారాయణ కేబుల్ ఛానెల్ లకు రాష్ట్ర స్థాయిలో 12, జిల్లా స్థాయిలో నాలుగు అక్రెడిటేషన్స్ ఇవ్వగా ప్రస్తుత చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి కేబుల్ ఛానల్ పై కక్ష కట్టినట్లు రాష్ట్ర స్థాయిలో ఒక్క కార్డు కూడా ఇవ్వకుండా జీవో తేవడం వెనుక మర్మం ఏమిటో అర్థం కావటం లేదన్నారు. మండల స్థాయిలో లక్ష జనాభా పైన ఉంటే గతంలో అదనంగా కార్డులు ఇచ్చేవారని, ప్రస్తుతం కేవలం మండలానికి ఒక కార్డు, నియోజకవర్గానికి అసలు కార్డులే లేకుండా ఎత్తివేయడం వల్ల పార్ట్ టైం రిపోర్టర్లకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రికి ప్రస్తుతం మీడియా అకాడమీ తో పాటు, ఆయన కొన సాగుతున్న సంఘం వారు తప్పుడు సమాచారం ఇవ్వడం వల్లే ఇలాంటి జీవో వచ్చి ఉంటుందని తాము భావిస్తున్నామని, రాష్ట్రంలోని మెజార్టీ జర్నలిస్టులు వ్యతిరేకించే ఈ జీవో ను వెంటనే పునః పరిశీలించి అర్హులైన జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ లు అందేలా నూతన జీఓను సవరించాలని డిమాండ్ చేశారు. ఇండిపెండెంట్ జర్నలిస్టుల కనీస అనుభవం 10 సంవత్సరాలనుండి 15 సంవత్సరాల పెంచడం అన్యాయం అన్నారు. 23 వేల అక్రిడేషన్ కార్డులు ఇస్తే ఇక్కడ అర్హులకు కార్డులు ఇవ్వడం లేదని ఢిల్లీకి పోయి ధర్నా చేసిన ఆ ఆంధ్రా సంఘం నాయకులు ఇప్పుడు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. పెద్ద పేపర్లకు, శాటిలైట్ ఛానల్ లకు సైతం భారీ స్థాయిలో కోత విధించారని, అనుభవం లోకి వస్తే కానీ అందరికీ అర్థం కాని విధంగా ఈ జీవో ను తీసుకువచ్చారని అన్నారు. మీడియా అక్రిడిటేషన్ కమిటీలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులను ఎందుకు చేర్చారని ప్రశ్నించారు. ఢిల్లీలో ఒకపక్క పిసిఐ కమిటీయే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని, అసలు ప్రస్తుతం సభ్యులే లేరని అలాంటప్పుడు ఎవరిని ఈ కమిటీలో సభ్యులుగా చేరుస్తారో అర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వం కొత్తగా తెచ్చిన జీ.ఓ 252 ను సవరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం జీఓ ను సవరించాలని తాము కోరుకుంటున్నామని, ఒకవేళ తాత్సారం చేస్తే రాజ్యాంగం కల్పించిన హక్కుగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో టియుడబ్ల్యూజే (హెచ్ 143)సీనియర్ నాయకులు గోపాల్ గౌడ్, సంగమేశ్వర్,గోవర్ధన్ రెడ్డి, రహమద్,రాఘవులు, యాదగిరి, కార్తీక్,సోని రాజు, గిరి, శ్రీనివాస్, ఉషయ్య,శేఖర్ గౌడ్, హమీద్,ఆంజనేయులు, రవి,యాదగిరి,వంశీ, సంగమేశ్వర్,చంద్ర శేఖర్, అరవింద్,జయ రాజ్,యూసుఫ్, ఇంతియాజ్ అబ్రహం,రాణి,కే. వేణుగోపాల్, జి.భాస్కర్ గౌడ్, చెంది శ్రీనివాస్, పెద్దిగారి నగేష్ గుప్త, టి. నాగరాజు,మచ్చయాదగిరి, డి.నవీన్,శ్రీకాంత్, రఘు, శ్రీనివాస్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.







## బయట పడుతున్న నాణ్యత లోపం

ఇదిలా ఉంటే రోడ్డు కు ఇరువైపులా వరద నీరు మళ్లింపు పనులు చురుకుగా కొన సాగుతున్నాయి. అయితే ఈ పనుల్లో నాణ్యత లేక పోవడం తో ఒక చిన్న ఆటో దాని స్లాబ్ పై నుండి వెళితే కూలి పోతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. పటాన్ చెరు పట్టణం లో నిర్మించిన వరద కాలువ పై వేసిన స్లాబ్ వారం రోజుల కే కూలిపోయింది. ఇప్పుడే ఇలా ఉంటే రేపు పెద్ద పెద్ద వాహనాల దీని పై ప్రయాణిస్తే వాటి పరిస్థితి తలుచు కుంటేనే భయం వేస్తోంది. గత వారం కిందట ఎం పీ రఘునందన్ రావు, ఎం ఎల్ ఏ గూడెం మహిపాల్ రెడ్డి, ఎం ఎల్ సి అంజిరెడ్డి లు సంయుక్తంగా సమావేశం నిర్వహించి పనుల పురోగతి పై చర్చించారు. తాజాగా శనివారం నాడు స్థానిక ఎం డీ ఆర్ ఫౌండేషన్ అధ్యక్షులు మాదిరి ప్రిథ్వీరాజ్ వరద కాలువ పై వేసిన స్లాబ్ కూలిన విషయం లో పై అధికారులకు పిర్యాదు కూడా చేశారు. ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# జాతీయ రహదారి పనుల్లో నాణ్యత లోపం

- వేసిన వారంకే కూలుతున్న స్లాబ్ లు ప్రయాణికుల
- భద్రత గాలికి

**పటాన్ చెరు, సిరి న్యూస్ :** జాతీయ రహదారి 65 (ఎన్ ఎచ్-65) మదీనాగూడ నుంచి సంగారెడ్డి వరకు 6-లేన్ల విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ ప్రాజెక్టు ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్నప్పటి కీ, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆదేశాలతో వేగవంతం చేస్తున్నారు.

### ప్రాజెక్టు వివరాలు

పూణే-హైదరాబాద్ భాగంలో కి.మీ. 493 నుంచి 524 వరకు (సంగారెడ్డి క్రాస్ రోడ్స్ నుంచి మదీనా గూడ వరకు) 6లేన్లు గా మార్చుతున్నారు. రూ.800-1,200 కోట్ల ఖర్చుతో 30 కి.మీ. పొడవు, 9 ఫ్లై ఓవర్లు, అండర్ పాస్ లు, ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ లు నిర్మిస్తున్నారు. ఎన్ ఎచ్ ఏ ఐ ఈ పి సీ మోడల్ లో పనులు చేపడుతున్నారు. జూలై 2025 లో మంత్రి కోమటిరెడ్డి పరిశీలించి వేగవంతం చేయాలని ఆదేశించారు. ఇదే నెలలో కలెక్టర్ కూడా త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పనులు స్పీడ్‌గా జరుగుతున్నా, ట్రాఫిక్ జామ్ లతో లింగంపల్లి-సంగారెడ్డి మధ్య 2 గంటలు పడుతోంది.



### ప్రయోజనాలు

4 నుంచి 6 లేన్ల కు మార్పుతో ట్రాఫిక్ కజ్జెషన్ 60% తగ్గుతుంది, సర్వీస్ రోడ్లు ఏర్పాటు. రీజనల్ రింగ్ రోడ్, నాందేడ్ ఎన్ ఎచ్-161తో కనెక్టివిటీ పెరుగుతుంది. రియల్ ఎస్టేట్ బూమ్ కు కూడా మార్గం సుగమం అవుతుందని విశ్లేషకు లు అభిప్రాయ పడుతున్నారు.

# సీఎస్ఈలో ఎస్.స్వరాజ్ కు పీహెచ్ డీ

**పటాన్ చెరు, డిసెంబర్ 27, (సిరి న్యూస్):** హైదరాబాదు లోని గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం పరిశోధక విద్యార్థి ఎస్.స్వరాజ్ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'హైపర్ స్పెక్ట్రల్ ఇమేజింగ్ ద్వారా ద్రాక్ష సాగులో విప్లవాత్మక మార్పుల'పై ఆయన అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న సీఎస్ఈ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. అపర్ణ శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. డాక్టర్ స్వరాజ్ పరిశోధన, మొక్కల వ్యాధుల ముందస్తు గుర్తింపు, తీవ్రత వర్గీకరణ కోసం అధునాతన ఏఐ ఆధారిత హైపర్ స్పెక్ట్రల్ ఇమేజింగ్ ఫ్రేమ్ వర్కును అందిస్తుందని తెలిపారు. ఆప్టిమైజ్డ్ బ్యాండ్ ఎంపిక, ఫజీ సెగ్మెంటేషన్, ఐవోటీ ఆధారిత వాస్తవ సమయ పర్యవేక్షణతో డీప్ లెర్నింగ్ మోడళ్లను సమగ్రపరచడం ద్వారా, ప్రతిపాదిత వ్యవస్థ వ్యాధి గుర్తింపు, తీవ్రత అంచనాలో అధిక ఖచ్చితత్వాన్ని సాధించడం తో పాటు సకాలంలో పంట రక్షణ, మెరుగైన వ్యవసాయ ఉత్పాదకతకు మద్దతు ఇస్తుందని వివరించారు. ఈ అధ్యయనం అద్భుతమైన పని తీరును ప్రదర్శిస్తోందని, 93 శాతం కంటే ఎక్కువ ఖచ్చితత్వాన్ని సాధిస్తుందని తెలిపారు. మొక్కల వ్యాధి పర్యవేక్షణ కోసం తెలివైన, సమర్థవంతమైన పరిష్కారాలను అందిస్తోందని వెల్లడించారు. డాక్టర్ స్వరాజ్ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి, సీఎస్ఈ విభాగాధిపతి ప్రొఫెసర్ షేక్ మహబూబ్ బాషా, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.



# గ్రామంలో నీటి సమస్యను పరిష్కరించిన సర్పంచ్

- పెద్దగొట్టి ముక్ల సర్పంచ్ నవీన్, పాలకవర్గం సభ్యులు

**శివంపేట్ డిసెంబర్ 27 (సిరి న్యూస్)** శివంపేట మండల కేంద్రంలోని పెద్ద గొట్టుముక్కల గ్రామంలో 4వ వార్డు లో నీటి సమస్య ఉందని గ్రామస్తులు నూతన సర్పంచ్ నవీన్ ముదిరాజ్ దృష్టికి తీసుకువెళ్లారు. వారి కోరిక మేరకు తక్షణమే నీటి సమస్యను తీర్చడానికి కొత్త బోరుబావిని తవ్వించారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ ఆంజనేయులు, వార్డు మెంబర్లు అల్లాడి వీరేశం, లాలలో నవీన్,బేరి సాయికుమార్, కాళ్ళ హరీష్, చేత్రి మల్లమ్మ,మంత్రి వైష్ణవి, చేగురి లత చాకలి లక్ష్మీ, సీనియర్ నాయకులు మురళి మనోహర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి మహేష్ గౌడ్, వాకిటి వీరారెడ్డి, బింగి కృష్ణ, బొడ్డు మల్లేశం, గుండ రమేష్, రామారం లక్ష్మినారాయణ, సీనియర్ నాయకులు అంజి రెడ్డి, మంగలి ఆంజనేయులు, మల్లారెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, సామల వెంకటేశం, జంగం నాగరాజు,కమిలి నగేష్,చాకలి రాము, గుండ రాజు, అజయ్, గుండ శివ,గుండ శ్రీనివాస్,రాము, సామల గోపాల్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామిక పరిరక్షణ ఇదేనా..?

- కాంగ్రెస్ ఇచ్చిన ఏడవ గ్యారంటీ ఇదేనా
- ప్రజల గొంతుక జర్నలిస్టులను అరెస్టు చేయడం, నిర్బంధించడం కాంగ్రెస్ నిరంకుశత్వానికి నిదర్శనం
- జర్నలిస్టుల ఆకాంక్షలకు వ్యతిరేకంగా ఇచ్చిన జీవోను వెంటనే రద్దు చేయాలి డిమాండ్
- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి
- జర్నలిస్టుల అరెస్టును తీవ్రంగా ఖండించిన బీఆర్ఎస్

**మెదక్ ప్రతినిధి, డిసెంబర్ 27 (సిరి న్యూస్):** జర్నలిస్టుల సమస్యలపై శాంతియుతంగా వినతి పత్రాలు ఇచ్చేందుకు వెళ్లిన టియూడబ్ల్యూజే, టిజేఎఫ్ నేతలను ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేయడాన్ని మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి తీవ్రంగా తప్పుబట్టారు. ఇది కేవలం నేతల అరెస్టు మాత్రమే కాదని, ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే జర్నలిస్టుల గొంతును పోలీసు బలగాలతో నొక్కేసే కుట్ర అని ఆయన విమర్శించారు. కొత్త జీవో సాకుతో జర్నలిస్టుల అక్రిడిటేషన్లలో కోత విధించడం ద్వారా ప్రభుత్వం వారి ప్రాథమిక హక్కులను కాలరాస్తోందని, ప్రశ్నించిన వారిపై దాడులు చేయడం నిరంకుశత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. ప్రజలను మభ్య పెట్టేందుకు వచ్చిన ఆరు గ్యారంటీ లతో పాటు ప్రజాస్వామిక పరిరక్షణ పేరుతో ఇచ్చిన ఏడవ గ్యారెంటీ అంటే జర్నలిస్టులను అరెస్టు చేయడమేనా అని ఆమె ప్రశ్నించారు. క్షేత్రస్థాయిలో అహర్నిశలు శ్రమించే జర్నలిస్టులకు కొత్త అక్రిడిటేషన్లు మంజూరు చేయాల్సింది పోయి, ఉన్న వాటిని తొలగించడం ద్వారా ప్రభుత్వం వారి ఉపాధిని మరియు ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తోందని పద్మా దేవేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్ట్ ఆకాంక్షలకు వ్యతిరేకంగా ప్రభుత్వం విడుదల చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని అన్నారు.యూనియన్ రాష్ట్ర నాయకత్వంలోని కీలక నేతలను అరెస్ట్ చేయడం దారుణం అన్నారు.జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులను, నిర్బంధాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ, అక్రిడిటేషన్ల పునరుద్ధరణ కోసం సాగే పోరాటంలో బీఆర్ఎస్ పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని పద్మా దేవేందర్ రెడ్డి స్పష్టం చేశారు.





## ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి

- ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**మెదక్ ప్రతినిధి:డిసెంబర్ 27(సిరి న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. శనివారం పాపన్నపేట మండలంలోని ఏడుపాయల దుర్గాభవాని మాతను కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. చైర్మన్ కు ఆలయ అధికారులు, పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం గర్భగుడిలో వనదుర్గా మాత కు ప్రత్యేక పూజలు చేసి శాలువా పూల మాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని నూతన సంవత్సరంలో మరింత ఆనందంగా ఉత్సాహంగా ఉంటూ ప్రజల కోరికలు నెరవేరాలని దుర్గామాతకు మొక్కులు చెల్లించుకున్నారని తెలిపారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ వెంట నర్సాపూర్ ఆర్డిఓ మైపాల్ రెడ్డి, స్థానిక తహసిల్దార్ ఆలయ ఈవో.. అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ప్రజావాణిని సద్వినియోగం చేసుకోవాలి

- ఆర్డిఓ జయ చంద్రా రెడ్డి

**తూప్రాన్, డిసెంబర్ 27 (సిరి న్యూస్) :** తూప్రాన్ డివిజన్ పరిధిలోని ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించే లక్ష్యంతో ప్రతి సోమవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 1:00 గంటల వరకు తూప్రాన్ డివిజన్ ఐ ఓ సి కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహించబడుతుందని తూప్రాన్ ఆర్ డి ఓ జయ చంద్రారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డివిజన్ పరిధిలోని అన్ని డివిజన్ స్థాయి అధికారులు మరియు తూప్రాన్ మండల స్థాయి అధికారులు, మున్సిపల్ కమిషనర్ ఎంపిడీఓ మరియు అన్ని శాఖల అధికారులు హాజరై ప్రజల నుండి వచ్చిన అర్జీలు ఫిర్యాదులను స్వీకరించి సంబంధిత శాఖల ద్వారా పరిష్కార చర్యలు చేపడతారని వివరించారు. అందువల్ల తూప్రాన్ డివిజన్ పరిధిలోని ప్రజలు తమ సమస్యలు అర్జీలతో ప్రతి సోమవారం నిర్వహించబడే ప్రజావాణి కార్యక్రమానికి హాజరై ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్ డి ఓ జయచంద్రారెడ్డి కోరారు





# మాదకద్రవ్యాల రవాణాను అరికట్టాలి

- విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావాన్ని నియంత్రించాలి
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్, డిసెంబర్ 27 (సిరి న్యూస్) :** విద్యార్థులు,యువత భవిష్యత్తుపై మాదకద్రవ్యాల ప్రభావాన్ని నియంత్రిం చాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. శనివారం జిల్లాలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణపై మెదక్ జిల్లా ఎస్పీ డి.వి శ్రీనివాసరావు,మానసిక వైద్య నిపుణులతో కలిసి జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల ఉత్పత్తి, రవాణా, విక్రయం, వినియోగాలను నిరోధించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాలు, గంజాయి ఇతరత్రా మత్తుపదార్థాలు వినియోగించడం వల్ల కలిగే నష్టాలను అర్థమయ్యేలా ర్యాలీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్లబ్ ఏర్పాట్లు ఇతర వివిధ రకాల పద్ధతుల ద్వారా అవగాహన కల్పించాలని, మానసిక వైద్య నిపుణులచే శిబిరాలు ఏర్పాటు చేసి విద్యార్థులకు అవగాహన కల్పించాలని తెలిపారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే నష్టాలపై విద్యార్థులకు వివరించాలని, మాదకద్రవ్యాల నియంత్రణలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనదని, విద్యార్థుల అసాధారణ ప్రవర్తనను పర్యవేక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులలో డ్రగ్స్ రిహాబిలిటేషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, బాధితులకు సేవలు అందించడం జరుగుతుందని, ఇన్ పేషెంట్ సేవలకు కావలసిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు.

మందుల దుకాణాలు, ఆసుపత్రులలో అందించే గుర్తించిన ప్రత్యేకమైన డ్రగ్స్ పై రిజిస్టర్ నిర్వహించాలని, వైద్యుల సూచన మేరకు మాత్రమే మందులు విక్రయించాలని, మత్తు మందుల విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మెడికల్, ఇంజనీరింగ్, పాలిటెక్నిక్, ఐ.టి.ఐ., జూనియర్, డిగ్రీ కళాశాలలలో మాదకద్రవ్యాలు, మద్యం వినియోగం వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థినీ, విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించాలని, గురుకులా లు, వసతిగృహాలు, అన్ని విద్యా సంస్థలలో ప్రహరీ, కారిడార్లు, పరిసరాలు స్పష్టంగా కనిపించే విధంగా సి.సి. కెమెరాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. బెల్ట్ షాపులు, గుడుంబా స్థావరాలపై పోలీసులు, రెవెన్యూ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని, అకస్మాత్తుగా కార్డన్ సెర్చ్ కార్యక్రమాలు చేపట్టాలని తెలిపారు. చట్ట విరుద్ధంగా మద్యం, గంజాయి, సిగరెట్లను విక్రయించే లైసెన్స్ లేని దుకాణాలను సీజ్ చేయాలని తెలిపారు. మాదకద్రవ్యాల నియంత్రణలో అధికార యంత్రాంగం సమిష్టిగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

## తెలంగాణ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ ఇలంబర్తి

**మెదక్ డిసెంబర్ 27(సిరిన్యూస్)** రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఇలంబర్తి సూచించారు. శనివారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, ఇతర జిల్లా అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ట్రాన్స్పోర్ట్ కమిషనర్ ఇలంబర్తి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు పెరుగుతున్నాయని, ప్రజల జీవితాలను కాపాడటానికి అధికారులు, ప్రజలు కలిసి పనిచేయాలన్నారు. అతివేగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, వాహనాల మెయింటెనెన్స్ లోపాలు ప్రమాదాలకు ప్రధాన కారణాల గా గుర్తించి, బ్లాక్ స్పాట్ల వద్ద రహదారి లోపాల సమస్యలు లేకుండా చూడాలన్నారు. బ్లాక్ స్పాట్లను గుర్తించి స్పీడ్ బ్రేకర్లు, రిఫ్లెక్టర్లు, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి ప్రమాదాలను తగ్గించాలన్నారు. హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించడం, డ్రంక్ డ్రైవింగ్ నిషేధించడానికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనీ సూచించారు. పాఠశాలలు, గ్రామాల్లో రోడ్డు భద్రతా వర్క్షాప్‌లు, సీపీఆర్ శిక్షణ ఇవ్వాలన్నారు. రోడ్లపై తనిఖీలు, స్పీడ్ గన్‌లు, ఆక్రమణల తొలగింపు చేపట్టాలనీ రోడ్డు భద్రత మాసంలో ర్యాలీలు, పోటీలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలన్నారు. ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలు పాటించి, వాహనాలు నెమ్మదిగా నడిపాలన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో పకడ్బందీగా రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్ని శాఖల అధికారుల సమన్వయంతో రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రహదారి, ఆర్టీసీ, పోలీసు, రెవెన్యూ ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.



# టేక్మాల్ ఆస్పత్రిలో నిర్లక్ష్యం

- వైద్య సేవలు నిల్
- ఆరు నెలలుగా విద్యుత్ సౌకర్యం లేకపోవడంతో డెలివరీలు బంద్
- ఆస్పత్రికి తాత్కాలిక విద్యుత్ సరఫరా
- వైద్య శాఖ అధికారుల నిర్లక్ష్య నీడలో రోగులకు తప్పని తిప్పలు

**టేక్మాల్ డిసెంబర్ 27 (సిరి న్యూస్) :** సర్కారు దవఖాన సమస్యలకు నిలయంగా మారి వైద్యానికి దూరమై జిల్లాస్థాయి అధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రభుత్వ లక్ష్యానికి నీరుగారుస్తున్న వైనం ఇది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మిక తనిఖీ చేయడంతో సమస్యల చిట్టా బయటపడింది. సమస్యలను తత్వమే పరిష్కరించాలని టేక్మాల్ తాసిల్దార్ తులసిరామ్ ను కలెక్టర్ ఆదేశించారు. ఈ మేరకు శనివారం ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సమస్యలను అక్కడున్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. వెంటనే విద్యుత్ సిబ్బందిని పిలిపించి తాత్కాలిక విద్యుత్ సరఫరా అయ్యేలా ఏర్పాట్లు చేశారు. టేక్మాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 24 గంటలు పని చేయాల్సి ఉంది. కాగా దేవుడు కరుణించినా పూజారి వరమియ్యని చందంగా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా వైద్య సేవలు అందడం లేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. మెంటెనెన్స్ లేకపోవడంతో ఆస్పత్రిలో విద్యుత్ సమస్య, డ్రైనేజ్ సమస్య, వర్షం వస్తే భవనం ఉరుస్తుందని అయ్యర్ సమస్యలు విలయ తాండవం చేస్తున్నాయని ప్రజలు వైద్య సిబ్బంది ఆరోపిస్తున్నారు. ఆస్పత్రిలో సమస్యలు ఉన్నాయని తెలుసుకున్న టేక్మాల్ తిమ్మిగారి సర్పంచ్ సుధాకర్, మండల పార్టీ అధ్యక్షులు రమేష్, మాజీ సర్పంచ్ పాపయ్య, మాజీ మండల కో ఆప్షన్ మజార్ లు ఆస్పత్రికి సందర్శించి సమస్యలను తెలుసుకున్నారు. ఈ విషయాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనరసింహ దృష్టికి తీసుకెళ్తామన్నారు.




# గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తాం

- సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రంగి కృష్ణ

**వెల్దుర్తి, డిసెంబర్ 27, (సిరి న్యూస్) :** భారత రాజ్యాంగం సర్పంచులకు కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకునే విధంగా సర్పంచుల ఫోరం పనిచేస్తుందని వెల్దుర్తి మండల సర్పంచ్ ఫోరం అధ్యక్షుడు రంగీ కృష్ణ అన్నారు. వెల్దుర్తి లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం వెల్దుర్తిలో సర్పంచ్ ఫోరం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. గ్రామాల అభివృద్ధి కోసం సర్పంచులు పని చేస్తామని, ప్రభుత్వ పథకాలను సక్రమంగా అమలు చేస్తూ నిధులు గ్రామ అభివృద్ధికి వినియోగించుకునే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామాల సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు





# 108 అంబులెన్స్ సిబ్బంది సేవలు మరువలేనివి

- రహదారికి అడ్డంగా ఉన్న నీరు
- నీరును దాటుకొని గర్భిణీని ఆస్పత్రికి తరలించిన అంబులెన్స్ సిబ్బంది.
- ఈఎంటి, పైలెట్ కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు

**పుల్కల్ డిసెంబర్ 27( సిరి న్యూస్)** పుల్కల్ మండల్ బొమ్మరెడ్డిగూడెం తండాలో నివసిస్తున్న అనూష అనే మహిళ పురిటి నొప్పులతో బాధపడుతున్నప్పుడు అత్యవసర సేవలకు సమాచారం ఇవ్వడంతో అక్కడికి ప్రభుత్వ 108 వాహనం రావడం జరిగింది. అంబులెన్స్ తండాకు వెళ్లే దారికి అడ్డంగా నీరు ఉండడంతో 108 వాహనము మార్గమధ్యంలో నిలిచిపోయింది. దీంతో 108 వాహనంలోని ఈఎంట, పైలెట్ ఇద్దరు కూడా స్ట్రక్చర్ పై నీరు దాటి ఆ మహిళను తీసుకువచ్చి అంబులెన్స్ లో ప్రాథమిక వైద్యం చేసుకుంటూ సంగారెడ్డి లోని ప్రభుత్వ మాతా శిశు ఆసుపత్రికి తరలించడం జరిగింది. వైద్య సిబ్బంది మరియు పేషెంట్ తరపున బంధువులు కూడా 108 సిబ్బందికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.







## సదాశివపేట పట్టణ పద్మశాలి క్యాలెండర్ ఆవిష్కరణ

- జనరల్ బాడీ సమావేశం
- జిల్లా ప్రధాన కార్యదర్శి మునిపల్లి విశ్వనాథం

**సదాశివపేట, డిసెంబర్ 27 (సిరి న్యూస్)** పట్టణ పద్మశాలి సంఘం-1 ముద్రించబడిన 2026 క్యాలెండర్ ఆవిష్కరణ మరియు జనరల్ బాడీ సమావేశం కార్యక్రమం ఆదివారం నాడు స్థానిక చేనేత సహకార సంఘంలో ఏర్పాటు చేయడమైనదని, కులదైవాల అధ్యక్ష కార్యదర్శులు సభ్యులందరూ హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ, సంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి, సదాశివపేట పట్టణ పద్మశాలి అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం తెలిపారు.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యత్వం నమోదు ఐడి కార్డు గురించి, మున్సిపల్ ఎన్నికల గురించి, శ్రీ మార్కండేయ భవన అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సంగారెడ్డి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు గుండు సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర పద్మశాలి యువజన అధ్యక్షులు గందేమల్లె రాజు హాజరుకానున్నారని తెలిపారు.

## ఆందోల్ జోగిపేట మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరి వైపు




- మున్సిపల్ చైర్మన్ పీఠం గందరగోళం
- జోగిపేటలో మున్సిపల్ ఎన్నికల వేడి మొదలైంది
- కౌన్సిలర్ బరిలోకి యువకులు
- బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన నాయకులకా
- కాంగ్రెస్ పార్టీ లో కష్టపడి పనిచేసిన నాయకులకా

**అందోల్ డిసెంబర్ 27 (సిరిన్యూస్)** అందోల్ నియోజకవర్గం సర్పంచ్ ఎన్నికలు ముగుశాయి. ఇలా అవి అయిపోగానే మున్సిపల్ ఎన్నికల వేడి జోరుగా వెలుగులోకి వచ్చింది . ఇప్పుడు ఆందోల్ జోగిపేటలో మున్సిపల్ చైర్మన్ పీఠంపై బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి వచ్చిన నాయకులకా.. లేక కాంగ్రెస్ కోసం కష్టపడ్డ నాయకులక అనే విషయం గందరగోళంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. ఈ మున్సిపల్ చైర్మన్ పీఠంపై ఇంత వేడి వేడిగా వినిపిస్తున్న గుసగుసలకు ప్రజలు ఇచ్చే తీర్పు ఎవరి వైపు ఉంటుందో ప్రజా క్షేత్రంలో తెలుసుకోవాల్సిన బాధ్యత నాయకులపై ఉన్నది ఎవరు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తారు. ప్రజా సమస్యలపై స్పందించే నాయకుడి వైపు ప్రజలు మొగ్గు చూపుతున్నారు .అది ఎవరు అనేది ఎన్నికల్లో ప్రజలు ఇచ్చే తీర్పును బట్టి అర్థమవుతుంది.

## ప్రజల కష్టసుఖాల్లో తోడుంటా

- త్రిష దామోదర్ రాజనర్సింహ ఆశీర్వాదంతో గ్రామం అభివృద్ధి చేస్తా
- కొండారెడ్డిపల్లి గ్రామ ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ గా ఎన్నికైన
- సర్పంచ్ ఎర్రోళ్ల పూజ మాణిక్యం

**అందోల్ డిసెంబర్ 27 ( సిరిన్యూస్)**అందోల్ నియోజకవర్గం అందోల్ మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి ఎర్రోళ్ల పూజ మాణిక్యం కీ ప్రజలు ఆశీర్వదించి గ్రామ సర్పంచ్ గా పట్టం కట్టారు. ఈ సందర్భంగా ఎర్రోళ్ల పూజ మాణిక్యం మాట్లాడుతూ నన్ను ఆశీర్వదించి గెలిపించిన నా గ్రామ ప్రజలకు మీ ఇంటి ఆడ బిడ్డగా గ్రామం అభివృద్ధి తోడుంటానని ఎర్రోళ్ల పూజ మాణిక్యం అన్నారు. సర్పంచిగా నాకు అవకాశం ఇచ్చిన గ్రామ ప్రజలకు అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కొండారెడ్డిపల్లి గ్రామ అభివృద్ధికై త్రిష మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆశీస్సులు తీసుకొని మన మన గ్రామ అభివృద్ధికై తోడ్పడ్తానని ఎర్రోళ్ల పూజ మాణిక్యం అన్నారు. నన్ను ఆశీర్వదించి గెలిపించిన నా గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని తెలియజేశారు.







# కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా భారీ నిరసన సభ

- **పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు, డిసెంబర్ 27, (సిరి న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశ పెట్టిన 4 కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా త్వరలో పటాన్ చెరు కేంద్రంగా భారీ నిరసన కార్యక్రమం నిర్వహించ బోతున్నట్లు పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శనివారం సాయంత్రం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయం ఆవరణలో నూతన కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసిన ఏర్పాటు చేసిన కార్మికుల సమావేశానికి ఎమ్మెల్యే జిఎంఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక రంగానికి వెన్నుముకగా నిలుస్తున్న కార్మిక రంగానికి వెన్నుపోటు పొడుస్తూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం 29 పాత కార్మిక చట్టాలను రద్దుచేసి పెట్టుబడిదారులకు అనుకూలంగా నూతనంగా నాలుగు కార్మిక చట్టాలను తీసుకొని రావడం దుర్మార్గం అన్నారు. ప్రధానంగా పారిశ్రామిక సంబంధాల కోడ్ లోని నిబంధనల వల్ల ఉద్యోగ భద్రత దెబ్బ తింటుందని, పెద్ద సంస్థల్లో కూడా ప్రభుత్వ అనుమతి లేకుండా ఉద్యోగులను తొలగించే అవకాశం పెరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. పని గంటలను పెంచే అవకాశం ఉండడం వల్ల కార్మికుల ఆరోగ్యం, కుటుంబ జీవితం ప్రభావితమవుతుం దని తెలిపారు. వచ్చే సంవత్సరం నుండి నుంచి దేశవ్యాప్తంగా కార్మికులపై బలవంతంగా రుద్దుతున్న లేబర్ కోడ్‌లు ప్రస్తుత 29 కార్మిక చట్టాల ద్వారా పొందుతున్న కనీస హక్కులను రద్దు కాబోతున్నాయని అన్నారు. న్యాయస్థానాల ద్వారా పొందే హక్కును సైతం నూతన లేబర్ కోడ్స్ నిరాకరిస్తున్నాయని అన్నారు. పాత కార్మిక చట్టాల్లో కనీస వేతనం నిర్ణయించే అంశం కేంద్రం, రాష్ట్రాల ఉమ్మడి అంశంగా ఉందని, నూతన లేబర్ కోడ్‌లలో రాష్ట్రాల హక్కులు తొలగించడం బాధాకరమన్నారు. ఇక నుండి కేంద్రం కనీస వేతనాలు నిర్ణయిస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రాల పరిధిలో ఉన్న వేతనాలు ఇకపై కేంద్ర ప్రభుత్వ దయా దాక్షిణ్యాలపై ఆధారపడి ఉంటాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆసియా లోనే అతిపెద్ద పారిశ్రామిక వాడగా చెందిన పటాన్ చెరు నియోజకవర్గం లో నూతన చట్టాలు కార్మికుల పాలిట ఆశనిపాతంగా మార బోతున్నాయని అన్నారు. నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ పటాన్ చెరు లో నిర్వహించబోయే భారీ నిరసన సభ విజయవంతానికి ప్రతి కార్మికుడు కంకణ బద్దులు కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు, బి ఆర్ టి యు రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వర్ ప్రసాద్, హెచ్ఎంఎస్ రాష్ట్ర కార్యదర్శి కొండా మనోహర్, సీనియర్ కార్మిక నాయకులు నర్రా బిక్షపతి, కార్మికులు పాల్గొన్నారు.



## కార్పొరేటర్లను కలిసిన ఎంఈఓ

**పటాన్ చెరు, డిసెంబర్ 27 (సిరి న్యూస్) :** రామచంద్రాపురం మండలానికి నూతన ఎంఈఓ గా బాధ్యతలు స్వీకరించిన రాములు శనివారం నాడు స్థానిక కార్పొరేటర్లు శ్రీమతి పుష్ప నగేష్, శ్రీమతి సింధు ఆదర్శ రెడ్డి ల ను, మర్యాద పూర్వకంగా కలిశారు. అదే విధంగా జిల్లా విద్యా శాఖ అధికారి వెంకటేశ్వర్లు ని కూడా మర్యాద పూర్వకంగా కలిసి మండలం లోని ఉపాధ్యాయులు, పాఠశాలల సమస్యల గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఏం అశోక్ రెడ్డి (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేలిమేల), సిద్దేశ్వర్, ప్రశాంత్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బి ఎచ్ ఈ ఎల్), ఎస్. రవీందర్ (యు పీ ఎస్ బండ్ల గూడ), కే గణేష్ (ఎల్ ఎఫ్ ఎల్ హెడ్ మాస్టర్ తెల్లాపూర్), తదితరులు పాల్గొన్నారు.



## పాపన్నపేట విద్యార్థికి సదవకాశం

### పార్లమెంట్ సెంట్రల్ హాల్ దర్శన భాగ్యం

(పటాన్ చెరు, సిరి న్యూస్) మెదక్ జిల్లా పాపన్నపేట మండలం చీకోడ్‌లింగాయిపల్లి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువు తున్న శివ చైతన్య కు జాతీయ స్థాయిలో నిర్వహిస్తోన్న పార్లమెంట్ కార్యక్రమానికి ఎంపికయ్యారు. ఈ నెల 25 న ఢిల్లీ లోని పార్లమెంటులో 'మన నాయకుడిని తెలుసుకోండి' పేరిట కార్యక్రమం జరిగింది. నవంబరు 23 న మధ్యప్రదేశ్ భోపాల్ లో జరిగిన వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ చాటడం తో దీనికి ఎంపికయ్యారు. గైడ్ ఉపాధ్యాయుడిగా కిషన్ ప్రసాద్ వెంట వెళ్లి ఢిల్లీ లో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఢిల్లీ లో వారు పార్లమెంట్ సెంట్రల్ హాల్ ను సందర్శించారు. వీరి పర్యటన పట్ల మెదక్ డీఈఓ విజయ, పాపన్న పేట ఎంఈఓ ప్రతాప్ రెడ్డి, స్కూల్ హెచ్ఎం విజయలక్ష్మిలు, గ్రామ యువజన సంఘం నాయకుడు లింగం పల్లి కేశవ్ లు హర్షం వ్యక్తం చేశారు.







## ఎమ్మెల్యే జీఎంఆర్‌ను కలిసిన అమీన్‌పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్

పటాన్ చెరు/ అమీన్ పూర్, డిసెంబర్ 27, (సిరి న్యూస్) : జిహెచ్ఎంసి అమీన్పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ గా నియమితులైన ప్రదీప్ కుమార్ శనివారం సాయంత్రం పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా క్యాంప్ ఆఫీస్ లో కలుసుకున్నారు. నూతనంగా ఏర్పడిన అమీన్పూర్ సర్కిల్ పరిధి లోని ప్రతి వార్డు అభివృద్ధికి చిత్త శుద్ధితో కృషి చేయడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉంటూ.. అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే జిఎంఆర్ ప్రదీప్ కుమార్ కి సూచించారు.

# వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసిన ఇస్లాంపూర్ సర్పంచ్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి

**తూప్రాన్, డిసెంబర్ 27 (సిరి న్యూస్) :** తూప్రాన్ మండలంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో పోటీ చేసి ఇస్లాంపూర్ సర్పంచ్ గా గెలుపొందిన గొల్లపల్లి సంతోష్ రెడ్డి అలియాస్ రాజుశనివారం రోజు మాట్లాడుతూ ఇంత ప్రేమ ఆదరణ చూపిన నా ఇస్లాంపూర్ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని గ్రామ అభివృద్ధికి తోడుపడుతానని గ్రామానికి కావలసిన అవసరాలను తీర్చే విధంగా ముందుకు వెళ్తానని నాపై నమ్మకం ఉంచి తూప్రాన్ మండలంలోని నెంబర్ వన్ సర్పంచ్ గా 685 ఓట్ల భారీ మెజారిటీతో గెలిపించిన ఇస్లాంపూర్ గ్రామపంచాయతీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు ఈరోజు గ్రామంలో గల్లి గల్లి లో పరిశుభ్రత కార్యక్రమం చేపట్టాము అదేవిధంగా స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేస్తానని రానున్న రోజుల్లో గ్రామంలో ఉన్న హైస్కూల్ లో కంప్యూటర్ శిక్షణ కు సంబంధించిన కంప్యూటర్స్ అదే విధంగా టీచింగ్ చెప్పడానికి సంబంధించిన ఆపరేటర్ను నియమిస్తానని యువకులకు ఓపెన్ జిమ్ లైబ్రరీ ఏర్పాటు చేస్తానని అదేవిధంగా ఈరోజు ఇస్లాంపూర్ గ్రామంలో సర్పంచ్ గొల్లపల్లి సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో మజీద్ హుస్సేన్ ఏ ఏ సి పి సహకారంతో వాటర్ ప్లాంట్




ను గ్రామంలోని పాఠశాలలో ఏర్పాటు చేశారు తరువాత ఈరోజు వెంకటరత్నాపూర్ గ్రామ పాఠశాలలో విద్యార్థి విద్యార్థినులకు తాగడానికి ఇస్లాంపూర్ గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి సొంత ఖర్చులతో మంచినీటి వాటర్ క్యూరిఫైర్ ను ఏర్పాటు చేసి ప్రారంభించారు ఎన్నో మంచి కార్యక్రమాలు పనులు చేసి ఇస్లాంపూర్ గ్రామపంచాయతీ ప్రజల మనసును గెలుచుకున్న గొల్లపల్లి సంతోష్ రెడ్డి మంచితనాన్ని గొప్పతనాన్ని గుర్తించిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి సంతోష్ రెడ్డిని తూప్రాన్ మండల సర్పంచ్ ఫోరముల



అధ్యక్షుడిగా నియమించాడని అదే నమ్మకంతో మరింత బాధ్యతలను అప్పగించారని తనపై మరింత బరువు బాధ్యతలు పెరిగాయని బాధ్యతయుతంగా పనులు చేసి మంచి నాయకుడిగా గుర్తింపు తెచ్చుకుంటానని ఈ రకంగా సంతోష్ రెడ్డి తెలిపారు ఇస్లాంపూర్ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా సాయ సహకారాలు అందిస్తానని తెలిపారు కార్యక్రమంలో పాల్గొన్న ఇస్లాంపూర్ నాయకులు ప్రజలు వెంకటరత్నాపూర్ నాయకులు ప్రజలు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు




# వీధి కుక్కలు నియంత్రించాలి

**కలెక్టర్ హైమావతి**

**సిద్దిపేట, సిరి న్యూస్ ః** వీధి కుక్కల నియంత్రణ మరియు వాటి షెల్టర్ హోమ్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె హైమావతి అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పోలీస్, గ్రామపంచాయతీ, మున్సిపల్, వైద్య ఆరోగ్య, విద్య, క్రీడలు మరియు యువజన సర్వీసుల శాఖ అధికారులతో జిల్లాలో కుక్కల నియంత్రణపై జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో కుక్కల నియంత్రణకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ముందస్తుగా మున్సిపల్ ప్రాంతాలు మరియు గ్రామపంచాయతీ ప్రాంతాలలో బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ప్రభుత్వ మరియు ప్రైవేటు, విద్యాసంస్థలు, ప్రభుత్వ, ప్రైవేటు వ్యాపార సంస్థలు, ఆస్పత్రులు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, జాతీయ రహదారి, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ రహదారుల వెంట గల కుక్కల వివరాలను సేకరించాలని అన్నారు. అలాగే జిల్లాలోని మున్సిపాలిటీలలో మరియు ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున గ్రామీణ ప్రాంతాలలో కుక్కల షెల్టర్ హోమ్ ను నిర్మించి ఆయా ప్రాంతాలలో గల కుక్కలను షెల్టర్ హోమ్ కు తరలించి కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించి షెల్టర్ హోమ్ లోనే వాటిని ఉంచాలని అన్నారు. తద్వారా రహదారుల వెంబడి జరిగే ప్రమాదాలు, మరియు పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో జరిగే కుక్క కాట్ల నుండి ప్రజలను రక్షించడానికి వీలవుతుందని వెంటనే కార్యచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి కొండల్ రెడ్డి, అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, డిపిఓ రవీందర్, డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ధనరాజ్, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి వెంకట నరసయ్య, మున్సిపల్ కమిషనర్లు, నేషనల్ హైవే, ఆర్ అండ్ బి మరియు విద్యాశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలి

## రాష్ట్ర కార్మిక శాఖ మంత్రిని కలిసి విన్నవించిన గుండ్ల మాచునూర్ సర్పంచ్ శ్రీహరి

హత్నూర, డిసెంబర్ 27 (సిరి న్యూస్) : పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగ యువతకు అధిక ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ గుండ్ల మాచునూర్ సర్పంచ్ బేగరి శ్రీహరి శనివారం నాడు జిల్లా ఇన్చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆ గ్రామ పంచాయతీ పరిధిలోని హానర్ ల్యాబ్, ఎపిటోరియా యూనిట్-1, కోవాలేంట్ లేబరేటరీస్ పరిశ్రమలు ఉండగా స్థానిక నిరుద్యోగులకు ఉపాధి కల్పించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని మంత్రి దృష్టికి తీసుకుపోయారు. వర్షములు ఏర్పాటు చేసిన సమయంలో స్థానికులకు ఉపాధి, వ్యాపార అవకాశాలు కల్పిస్తామని చెప్పిన పరిశ్రమ యాజమాన్యాలు నేడు ఆ నిబంధనలను తుంగలో తొక్కుతూ ఇష్టరాజ్యంగా వ్యవహరిస్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.అంతే కాకుండా ఉన్నత చదువులు చదివినప్పటికీ స్థానిక పరిశ్రమల్లో ఉపాది దొరకక యువకులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి నెలకొందని వినతి పత్రంలో పేర్కొన్నారు. తమ గ్రామ పంచాయతీ పరిధిలోని పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా పరిశ్రమ యాజమాన్యాలకు సూచించాలని కోరారు.

